# ఉపాధ్యాయ దినోత్సవం

## (డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి : సెప్టెంబర్ – 5)

పల్లవి : ఈ రోజు – సర్వేపల్లి పుట్టిన రోజు
ఉపాధ్యాయు లందరికీ పండుగ రోజు
ఉపాధ్యాయు లందరికీ పండుగ రోజు ..ఈ..

చరణం: ఉపాధ్యాయ వృత్తి నుండి
అత్యున్నత పదవి పొంది ..ఉపాధ్యాయ..
ఉపాధ్యాయ వృత్తికి
గౌరవ మందించిన
సర్వేపల్లి పుట్టిన రోజు ..ఈ..

చరణం: ఉపన్యాస కర్త నుండి
ఉప రాష్ట్రపతి వరకూ ..ఉపన్యాస..
అత్యున్నత పదవులను
విజ్ఞతతో అలరించిన
సర్వేపల్లి పుట్టిన రోజు ..ఈ..

చరణం: రాష్ట్రపతి పదవిలోన
రాణించిన రాజతడు ..రాష్ట్రపతి..
తత్వ శాస్త్ర సార మెరిగి
భారత జాతి రత్నమైన
సర్వేపల్లి పుట్టిన రోజు ..ఈ..

రచన
వి.నాగమూర్తి

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : nagamurthy.weebly.com